## నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రం

– పిఇఎస్ వైద్య కళాశాల డీన్ డా॥ కృష్ణారావు

కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



సమాజంలో నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమని పిఇఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం పిఇఎస్ నర్సింగ్ కాలేజ్‌లో 18వ బ్యాచ్ ప్రారంభోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ విద్యను చదివే విద్యార్థినులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. తిరుపతి పద్మావతి గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా॥ మరియా రోజమ్మ మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థినులు ఫ్లారెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య మాట్లాడుతూ నర్సులు రోగులు త్వరగా కోలుకునేలా ధైర్యం అందించి వారికి తోడ్పాటు అందిస్తారన్నారు. అనంతరం నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా॥ అభిరామి, ప్రొఫెసర్ డా॥ సునీత దేవి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సలహాదారు వైజెవి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా॥ డేనియల్ అరుణ్‌కుమార్, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చితూ_రు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్వర్యంలో 16,17వార్డుల్లో జరిగిన గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ది కలిగిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఓ పథకంలో లబ్ది కలుగుతోందన్నారు. కుప్పం ఎమ్మెల్యేగా తనకు ఓ అవకాశం కల్పించాలని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసా_నని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, ఎంపిపి అశ్విని, కౌన్సిలర్లు రంగయ్య, నాగరాజు,విజయ్, అవినాష్, రాజా, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం

–అనాథ శవానికి అంత్యక్రియలు జరిపిన మాజీ సర్పంచ్ మణి

కుప్పంరూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



తన,మన అనే సొంతవారు ఎవరూ లేని ఓ మహిళ మృతి చెందింది. అయితే ఆమెకు అంత్యక్రియలు జరిపేందుకు డికెపల్లి మాజీ సర్పంచ్ మణి చొరవ చూపి ముందుకు వచ్చారు. మూడు రోజుల క్రితం ఓ అనాథ మహిళ రైల్వే స్టేషన్ సమీపంలో చనిపోయింది. దీంతో రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు గుర్తించి కుప్పం ఏరియా ఆస్పత్రిలో పంచనామా జరిపారు. అనాథ మహిళ అంత్యక్రియలను మాజీ సర్పంచ్ మణి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో యుగంధర్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## వైకాపా నుంచి తెదేపాలో చేరిక

కుప్పంరూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

మండలంలోని గరిగచీనేపల్లి గ్రామంలో వైకాపాకు చెందిన వీరమణి, మురుగన్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మరలా చంద్రబాబునాయుడు సిఎం కావడం తధ్యమని గ్రామాల్లో నిలిచిన అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామనా న్నరు. కార్యక్రమంలో రవి రవి, సుబ్రమణ్యం, వసంతమ్మ, రాజేశ్వరి, చంద్ర, శ్రీనివాసులు, పుల్లయ్య, దేవి, నరసింహులు పాల్గొన్నారు.

## అటవీప్రాంతంలో వృద్దుడిపై దాడి

**వి.కోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని నాయకనేరి అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి తమిళనాడుకు చెందిన చక్రవర్తి (65) అనే వృద్ు డు టు వీలర్‌లో వెళ్తుంటే తమిళనాడుకు చెందిన కొందరు యువకులు అతనిపై దాడి చేసి యాభైవేల నగదు పట్టుకుని వెళ్లినట్లు బాధితుడు వి.కోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుర్తు తెలియని యువకులు మారణాయుధాలతో తనపై దాడి చేశారని ఆ మార్గంలో కారు రావడంతో నగదుతో ఉడాయించారని పేర్కొన్నాడు. అయితే సంఘటనా స్థలం తమిళనాడు పరిధిలో వస్తుంది. గాయపడ్డ వృద్ధుడు వి.కోట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## రేపు కుప్పంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

బెంగళూరు వైదేహి హాస్పిటల్, కుప్పం సాయిమాతా సేవా ట్రస్ట్‌ల అధ్వర్యంలో ఈనెల 10వతేది కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

## టిడిపితోనే భవిష్యత్తు గ్యారంటీ

– జిడినెల్లూరు 'దేశం' ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్

పాలసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీతోనే అందరి భవిష్యత్తుకు గ్యారంటీ అని జిడినెల్లూరు తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నరసింహాపురం, టివిఎన్ఆర్ పురం గ్రామాల్లో శుక్రవారం జిడినెల్లూరు 'దేశం' ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్, రాష్ట్ర ప్రభావశీల గుర్తింపు కమిటీ సభ్యుడు భీమినేని చిట్టిబాబుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ థామస్ మాట్లాడుతూ వైకాపా పాలనలో సామాన్యులు జీవనం సాగించలేనంతగా ధరలు పెరిగాయని ధ్వజమెత్తారు. మార్కెట్‌లో ఏది కొనలేం తినలేం అనే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలపై పైసా భారం మోపకుండా పాలన సాగిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిత్యవసర వస్తువుల ధరలతో పాటు ఇతర వస్తువుల ధరలు పెంచివేశారన్నారు. తెలుగుదేశం అధినేత ఇటీవల ఎన్నికల హామీలను విడుదల చేశారని వీటిని ప్రతి ఇంటికి తీసుకెళ్ళి ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చేయాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, ప్రధాన కార్యదర్శి ఆరుళ్‌నాథన్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబశివన్, మాజీ ఎంపిపి మీనామోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం

పాలసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

అంగన్‌వాడీ, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ ఆదేశించారు. ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ శుక్రవారం వెంగ్రాజుకుప్పం ప్రభుత్వ బిసీ విద్యార్థుల హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, విఆర్ఓ టి.రమణయ్య, వైస్ సర్పంచ్ సుమన్‌రాజు, అంగన్‌వాడీ వర్కర్ ఇంద్ర, బిసీ హాస్టల్ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామాల్లో వైద్యసేవలు

గుడిపాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందనున్నాయని తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, ఎంపిడిఓ రాజశేఖర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ సందీప్‌లు పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ పి.శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం శుక్రవారం వీరు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి అనంతరం ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పానికి ఏం చేశామో చెప్పే ధైర్యంగా తిరుగుతున్నా

– ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్



కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : రెండున్నర ఏళ్లుగా కుప్పంలో తాము చేసిన అభివృద్ధి ప్రజలకు చెబుతూ తాను ధైర్యంగా తిరుగుతున్నానని కుప్పంలో తెదేపా నేతలు ముప్ఫై ఐదేళ్లలో ఏ ం పీకారని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఐటి శాఖ నోటీసులకు సమాధానం చెప్పక తనను అరెస్ట్ చేస్తారని కేడర్‌ని రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. ఓటుకు నోటు కేసులో హైదరాబాదును వదిలేసి వచ్చారన్నారు. కుప్పం టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నంకు చిప్ దొబ్బిందని వైకాపా నేతలను కుక్కలు అని మాట్లాడడం తగదని ఆయన వయసుకు మర్యాద ఇస్తున్నామని పేర్కొన్నారు. హంద్రీ–నీవా పనులు పూర్తి చేసే కుప్పంలో ఓట్లు అడుగుతామన్నారు. కుప్పంలో దేశం నేతలు కమీషన్ల కోసం రోడ్లు వేశారని విమర్శించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## తల్లిదండ్రుల దీక్షమాలతో మాతాపిత్రు రుణము నుండి విముక్తి

–రాష్ట్ర దేవాదాయశాఖ విశ్రాంత అదనపు కమీషనర్ కేశవులు

కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



ప్రత్యేక్ష దేవుళ్ళు అయిన తల్లిదండ్రులకు దీక్ష మాలధారణ చేసి మాతా, పిత్రురుణాలను తీర్చుకోవచ్చునని ఉమ్మడి ఏపీ రాష్ట్ర దేవాదాయశాఖ విశ్రాంత అదనపు కమీషనర్ జి.కేశవులు అన్నారు. జన్మనిచ్చిన తల్లిద ండ్రుల కోసం గత తొమ్మిదేళ్ళుగా దేశంలో ఎక్కడా లేని విధంగా మాతా పిత్రురుణము తీర్చుకోవడానికి తల్లిదండ్రుల దీక్ష మాలధారణ చేస్తున్న కేశవులు శుక్రవారం కాణిపాకం అగరంపల్లెలోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ పురాణ కాలం నుండి తల్లిదండ్రులకు సమాజంలో ప్రత్యేకస్థానం వుందన్నారు. తల్లి, తండ్రి, గురువు, దైవం అంటారు కాబట్టి దైవంకన్నా ముందు మొట్టమొదటిస్థానం తల్లిదండ్రులదన్నారు. అటువంటి ఉన్నతమైన స్థానం పొందిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ తల్లదండ్రుల దీక్ష మాలధారణ చేసి తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలన్నారు. ( దీక్ష చేపట్టిన వారు దీక్ష విరమణ రోజు తల్లిదండ్రుల సమాధుల వద్ద ఇరుముడుల చెల్లించి దీక్ష విరమణ చేయాలని, లేదా సమీపపంలోనా ఆలయాల్లో ఇరుముడులు చెల్లించిన అనంతరం ఇళ్ళలో తల్లి_దండ్రులకు కొత్త బట్టలు పెట్టి పిండతర్పణం చేసి దీక్ష విరమించాలని కేశవులు సూచించారు.

## చంద్రబాబుతోనే రాష్టాభివృద్ధి సాధ్యం

–టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి మోహన్ మురళి

వెదురుకుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కేవలం తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడంతోనే సాధ్యమవుతుందని టీడీపీ మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెదురుకుప్పం 53 బూత్‌లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ కల్గిన ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. అనంతరం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ శ్రీరాములు రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరంకు పెద్ద పీఠ

వెదురుకుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కరంకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మీ స్పష్టం చేశారు. మండలంలోని మాంబేడు పంచాయతీ పరిధిలోగల హరిజనవాడలో ఆమె శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రజా సమస్యల పరిష్కారంకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆమెతో పాటు జడ్పిటీసీ సభ్యులు చలం పాళ్యం సుకుమార్, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది, నాయకుడు పాల్గొన్నారు.

## నాల్గవ విడత ఐటిఐకి దరఖాస్తు చేసుకోండి

వెదురుకుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో చేరదలచుకున్న విద్యార్థులు నాల్గవ విడత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నమని ప్రిన్సిపాల్ భైరవుడు శుక్రవారం తెలిపారు. పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో చేరడంకు ఆశక్తిగల విద్యార్థులు ఐటిఐ.యన్‌ఐసి.ఇన్ వెబ్‌సైటు నందు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

## ఎన్టీఆర్ ఆరోగ్యరథం ద్వారా 130మందికి ఉచిత వైద్యం

కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



కుప్పం ముని ్పల్ పరిధి ఏడో వార్డు వడ్డిపల్లిలో శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 130మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, నేతలు ఆర్ఆర్ రవి, వేణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పచ్చిరొట్టలు భూసారాన్ని పెంచుతాయి : ఏడీఏ

బాలాయపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



పచ్చి రొట్ట పంటలు సాగు చేసి వాటిని భూమిలో కలిపేస్తే భూసారాన్ని పెంచుతాయని ఏడీఏ ఎం.నాగార్జున సాగర్ తెలిపారు. మండలంలోని కోటంబేడు గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు శిక్షణా కార్యక్రమం వెంకటగింరి సబ్ డివిజన్ ఏడీఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్ట పంటల సాగు వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.కేవీకే పెరియవరం హార్టికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాలు నిమ్మ, అరటి, మామిడి పంటలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. పశు వైద్యాధికారి డాక్టర్ మహిత మాట్లాడుతూ పశువుల ఇన్సూరెన్స్, వాక్సినేషన్, వివిధ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటంబేడు సర్పంచ్ మస్తానమ్మ, ఎంపీటీసీ సురేంద్రరెడ్డి, భైరవరం పీఏసీఎస్ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి పి.శిరీష, ఏఈవో సుధాకర్, సుధీర్, వీఏఏ వినోద్, సలీమ్, లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాదే : రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:

జాబ్‌మేళాకు వచ్చిన నిరుద్యోగు లందరికీ ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాదని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి భరోసా ఇచ్చారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీం లీడ్ సౌజన్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. గడప గడపకు తాను తిరుగుతున్న సమయంలో ఉద్యోగాలు లేవని అనేక మంది తనకు చెప్పడంతో జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. ఎంత చిన్న విద్యార్హత ఉన్నా ఉద్యోగాన్ని ఇప్పిస్తానని తెలిపారు. ఉద్యోగం రాలేదని ఎవరు చింతించాల్సిన అవసరం లేదన్నారు. ఇంటర్వ్యూలకు వచ్చిన నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, భోజన వసతులను కల్పించారు. పలు ప్రముఖ కంపెనీల వారు జాబ్ మేళాలో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఆయన వెంట వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పట్టణకన్వీనర్‌జి.ఢిల్లీబాబు,నాయకులు కోటేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి మురళీకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

## శ్రీచెంగాళమ్మ దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళ మాత పరమేశ్వరిదేవి దేవస్థానంలో నిజ శ్రావణ మాసం, చివరి శుక్రవా రాన్ని పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు ముందుగా శ్రీచెంగాళ మాతకు పూజలు చేసి ఆలయం నుంచి వరలక్ష్మీ వ్రతానికి అవసరమైన పూజా సామగ్రి, సారెను తీసుకెళ్లారు. దేవస్థానంలో నూతనంగా నిర్మించిన మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా శ్రీవరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వ్రతం చేశారు. ఈ వ్రతానికి ఉభయకర్తలుగా చిట్టేటి పెరుమాళ్ళ గోవిందమ్మ, కర్లపూడి సురేష్, కల్పన, భాస్కరాచారి, శాంతమ్మ, దర్శి శ్రీనివాసరావు, అనురాధ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బండి సునీత, ఎంఎం పద్మజ, కర్లపూడి సురేష్‌బాబు, ఓలేటి బాలసత్యనారాయణ, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు ముంగర అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ వైద్యురాలు, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట, షార్ వారి సహకారంతో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో నిర్వహించిన ఆరోగ్య భద్రత అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. విద్యార్థినులు పరిశుభ్రత పాటించాలని, చుట్టుపక్కల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కె.శేఖర్, లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట, షార్ అధ్యక్షులు కె.ఆదిశేషారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసజెట్టి, కోశాధికారి అప్పారావు, క్యాంప్ ఛైర్మన్ అరుణకుమారి, టీచర్ జానకి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ కోత

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

సూళ్లూరుపేట పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ కోత విధించనున్నట్లు ఎడిఎ ఖాదర్‌బాషా శుక్రవారం తెలిపారు. మన్నారుపోలూరు, మన్నేముత్తేరి, శ్రీచెంగాళమ్మ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ విద్యుత్ కోత అమల్లో ఉంటుందని చెప్పారు. ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో మెయింటెన్స్ మరమ్మతులు కారణంగా కోత విధిస్తున్నామని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## పాఠశాలలను పరిశీలించిన తడ ఎంఈఓ

తడ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :



తడ మండలంలోని వెండ్లురుపాడు, ఎన్ఎం కండ్రిగ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖాధికారి –2 మల్లికార్జున రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పిల్లల సామర్థ్యాలను పరిక్షించారు. ఉపాధ్యాయు లకు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఆయనతో పాటు సిఆర్పి మునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 21న మండల సర్వసభ్య సమావేశం

దొరవారిసత్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

ఈ నెల 21వ తేదీన దొరవారిసత్రం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు దువ్వూరు సుజాతమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. 21వ తేదీన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్యం, విద్య, తదితర అన్ని సమస్యలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## ఉపాధ్యాయులు గోడు వినేదెవరు ?

ఎనిమిది తేది వచ్చినా కొందరికి జీతాలు

కోట,సెప్టెంబరు 8 ప్రభాతవార్త

ఎనిమిది తేదీ ముగిసినా ఉమ్మడి తిరపతి జిల్లాలో ఇంకా చాల మంది ఉపాధ్యాయులు జీతాలకు నోచుకోలేదు. ఉన్నత పాఠశాలలగా ఉన్నతీకరించరించిన వాటిల్లోకి కొందరు సెకండరీ గ్రేడ్ టిచర్లు రాగా క్యాడర్ స్ట్రైంగ్‌లో చూపించారు. అయితే వీరికి జీతాలు చేయాలంటే వారు ఉన్నత పాఠశాలలకు బదిలీ పై వచ్చారా ? హేతు బద్ధీకరణలో భాగంగా వచ్చారా? అనేది ఏదో ఒక ఉత్తర్వు ఉండాలి. దీంతో పాటు చివరిగా వారు పని చేసిన స్కూల్ నుంచి ధ్రువ పత్రం ( లాస్ట్ పేయింగ్ సర్టిఫికేట్ ,ఎల్‌పీసి ) పొందాలి. అవన్నీ జతపరిస్తేనే వారికి జీతాలు సాధ్యమవుతయని ఖజనా అధికారులు చెబుతున్నారు. అయితే వీరికి ఎల్‌పీసీ ఎవరు ఇవ్వాలనేది పెద్ద సవాల్‌గా మారింది. ఇప్పటి వరకు మండల ఎంఈవో పరిధిలో పని చేశారు, ప్రస్తుతం హైస్కూల్ కు రావడంతో డ్రాయింగ్ అధికారి వీరికి ఆ పాఠశాల హెచ్ఎం, ఎంఈవో నుంచి ఎల్‌పీసీ తెచ్చుకుంటే తాము జీతాలు బిల్లులు తయారు చేసి పంపుతామని హెచ్ఎంలు అంటుండగా ఎల్‌పీసీ పత్రం తమ పరిధిలో ఇచ్చేది కాదని అది డిఈవో ఆర్జేడే స్థాయి అధికారులు ఇవ్వాల్సి ఉంటుందని ఎంఈవోలు తప్పించుకుంటున్నారు.కోట మండలంలో ఉపాధ్యాయులు ఏవరికి నేటి వరకు జీతాలు అందలేదు. అదే పక్క మండలం వాకాడు మండలంలోని ఉపాధ్యాయులకు జీతాలు అందాయి.

## భూములపై జెసి సమీక్ష

కోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

కోట మండలంలోని సాదాబైనామా భూములు, డికెటి భూములపై జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ స్థానిక తహశీల్దార్ కారానయలయంలో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం చిట్టమూరు మండలంలో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ బాలాజి అనంతరం కోట తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, విఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. రీసర్వే చేసేటప్పుడు పారదర్శకంగా ఉండాలని, హద్దులు కొలతలు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో తహశీల్దార్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికలు ఇంకా ఎప్పుడు..?

కోట,సెప్టెంబర్ 8ప్రభాతవార్త :

రైతులకు మెరుగైన పద్దతిలో సాగు నీటిని అందించేందుకు మరుగు, పంట కాలువల అభివృద్ధికి ,పర్యేవేక్షణకు 1997 లో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నీటి సంఘలను ఏర్పాటు చేసింది. ఆయా కాలువల పరిధిలోని రైతులకు ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించింది. 2015 సెప్టెంబరు అప్పటి ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో నీటి సంఘాల పరిధిలోని రైతులతో సమావేశాలను నిర్వహించి పాలక వర్గాలను నియమిచింది. ఏకపక్షంగా ఈ ప్రక్రియ జరిగిందంటా పలువురు న్యాయ స్దానాలను ఆశ్రయించారు. తరువాత నుంచి ఇక నీటి సంఘాలకు ఎన్నికలు జరగలేదు. రూ. ఐదు లక్షాల లోపు పనులను సంఘాలే నామినేషన్ పద్దతిలో చేయించేవి. అంతకు మంచి ఖర్చుయ్యే పనుల విషయంలో ప్రభుత్వం నుంచి నిధుల విడుదల అంశంలో కీలకపాత్ర పోషించేవి. ప్రస్తుతం వీటికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో రైతులు సాగు నీటి అంశంలో ఎదుర్కొంటున్న చిన్న, చిన్న, సమస్యలు పరిష్కారానికి సైతం అధికారులపైనే ఆధారపడాల్సి రావడం బాధకారంగా ఉందంటున్నారు. వైకాపా అధికారంలోకి రాగానే నీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహిస్తుందని ఆపార్టీ శ్రేణులు ఆశ పడ్డాయి, అయితే ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన నీటి సంఘాలను రద్దు చేసి వాటి స్దానంలో ఇరిగేషన్ శాఖ డీఈ, ఆఆ, ఎస్ఈలకు బాధ్యతలు అప్పగిచింది. దీంతో ప్రతి పనికి అధికారులే అంచనలు రూపొందించి టెండర్లు పిలవాల్సి వస్తోంది. రైతులు తమ సమస్యలను అధికారలుకే విన్నవించుకోవాల్సి రావడం, వారికి స్దానికంగా ఉండే చిన్న చిన్న సమస్యలు పై అవగాహన ఉండదు దీంతో పనుల్లో జాప్యం ఎక్కువగా ఉంటోంది. ప్రభుత్వం స్పందించి నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని అన్నదాతలు కోరుతున్నారు.

## 300 సంవత్సరాల నాటి శివలింగం పొలంలో లభ్యం



వెంకటగిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: మండలంలోని గొట్లగుంట గ్రామం వద్ద 300 సంవత్సరాల నాటి శివలింగం రైతు పొలంలో లభ్యమైంది. పొలం వద్ద ఉన్న పుట్టను చదును చేస్తుండగా శివలింగం బయటపడింది. మొదట శివలింగం పై భాగం కనిపించడంతో రైతులు, గ్రామస్థుల సహాయంతో తవ్వారు. శివలింగం బయటకు రావడంతో వెలికితీసి గ్రామస్థులు పూజలు చేశారు. శివలింగానికి గుడి కట్టి పూజలు చేస్తామని రైతులు అంటున్నారు. చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చి శివలింగాన్ని చూసి వెళుతున్నారు.

